## క్లుప్తంగా

### నేడు నాగసాధువులతో కాలబైరవునికి ప్రత్యేక పూజలు


కాలబైరవస్వామి

జరుగుమల్లి (సింగరాయకొండ): జరుగుమల్లి మండలం కె.బిట్రగుంట గ్రామంలోని కాలబైర వస్వామి దేవస్థానంలో ఈ నెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు కాలభైరవునికి నాగసా ధువులతో ప్రత్యేక అభిషేకం, హోమం నిర్వ హించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకుడు పాపిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. పశుపతి నాథ్ నుంచి వచ్చిన సాగసాధువులు కమలగిరి బాబా, దివ్యనందగిరి బాబాల ఆధ్వర్యంలో పూజలు చేస్తారని చెప్పారు. పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాల ని, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహి స్తామని ఆయన వివరించారు.

### పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డిప్యూటీ డీఈఓ

లింగసముద్రం: మండల కేంద్రమైన లింగసము ద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెదపవనిలోని భోరావ్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి పరీక్ష కేం ద్రాలను కందుకూరు డిప్యూటీ డీఈఓ పి.నరశిం హారావు, ఇన్‌చార్జ్ ఎంఈఓ రవికుమార్ బుధ వారం ఉదయం తనిఖీ చేశారు. హిందీ పరీక్ష జరుగుతుండగా పరీక్ష కేంద్రాలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల్లో విద్యా ర్థులు ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుం డా చూడాలని ఇన్విజిలేటర్లకు సూచించారు.

### బీరువా వితరణ



బీరువా అందజేస్తున్న రమణారెడ్డి

పీసీపల్లి: మండల పరిధిలోని పెదవులమడుగుకు చెందిన జంపని రమణారెడ్డి పీసీపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌కు రూ.9 వేల విలువచేసే బీరువాను బుధవారం అందజేశారు. ఉదార స్వభావంతో పాఠశాలకు బీరువాను అందజేసిన రమణారెడ్డిని ప్రధానోపాధ్యాయుడు డేగ ఆంజనే యులు అభినందించారు. ఉపాధ్యాయులు తిరు పతయ్య, నాగార్జునరెడ్డి, వెంగళరావు ఉన్నారు

### ప్రశాంతంగా హిందీ పరీక్ష


సంతోషంగా బయటకు వస్తున్న విద్యార్థులు

హనుమంతునిపాడు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని రెండు పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో రెండో రోజు హిందీ ప్రశాంతంగా జరి గింది. రెండు కేంద్రాల్లో 253 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లు రమణయ్య, రామారావు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని మౌలిక వసుతులు సమకూర్చారు. మండల విద్యా శాఖాధికారులు జి.పెద్దిరాజు, ఎస్. రమ ణయ్యలు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

### ఆధునిక పద్ధతులపై రైతులు దృష్టిసారించాలి

పామూరు: రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధ తులపై దృష్టిసారించాలని మండల వ్యవసా యాధికారి కంచం రాధ అన్నారు. మండలం లోని బలిజపాలెం, చింతలపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ రాధ ఆయా గ్రామాల్లో రైతులు సాగు చేసిన పొగాకు, కంది, శనగ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదేవిధంగా రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ త్వరితగతిన పూర్తి చేయించుకోవాల న్నారు. కార్యక్రమంలో వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

### పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న పెన్షనర్లు

ఉలవపాడు: పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పెన్షనర్ల సంఘం తహసీల్దార్ శ్రీనివాసరావుకు బుధవారం వినతి పత్రం అందజేశారు. వెంటనే పీఆర్‌సీ కమీష న్‌ను ఏర్పాటు చేసి కమిషన్ నియమించాలని డిమాండ్ చేశారు. గత పీఆర్‌సీలో తగ్గించిన అడి షనల్ క్వాంటమ్ పెన్షన్‌ను పూర్వ పద్ధతిలో 70 సంవత్సరాలకు గాను 10 శాతం, 75 సంవత్స రాలకు గాను 15 శాతం పునరుద్ధరణ చేయాల న్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో పెన్ష నర్ల సంగం కార్యదర్శి బీవీ.రావు, కోశాధికారి ఏ.వెంకట్రావు తదితరులు ఉన్నారు.

# ప్రజల ఘోష!

- వేసవి ప్రారంభమైనా పూర్తికాని జల్ జీవన్ మిషన్ పనులు
- దృష్టి సారించని కూటమి సర్కార్
- నీటి కోసం ప్రజల ఇక్కట్లు


పీసీపల్లిలో పైపులేసి సరిపెట్టిన జల్ జీవన్ మిషన్ పనులు

పీసీపల్లి: ప్రతి ఇంటికి మంచి నీరు అందించాలనే లక్ష్యంతో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం తో జల్ జీవని మిషన్ పథకాన్ని రూపొందించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నీటి కోసం ఇబ్బం ది లేకుండా ప్రతి ఇంటి ముందు కుళాయి ఏర్పాటు చేసి మంచినీరు అందించాలనేదే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరిగిన పనులు తప్పితే నేటి వరకు కూటమి ప్రభుత్వం ఈ పథకం వైపు దృష్టి సారించలేదు. నిధులు విడుదల చేయక పోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందాగా పథకం లక్ష్యం నీరు గారుతోంది. ఫలితంగా ప్రజలు నీటి కష్టాలు ఎదు ర్కొంటున్నారు. పీసీపల్లి మండలంలో 18 పం చాయతీల్లో 65 గ్రామాలకు జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందించేందుకు 2022లో 5 కోట్ల 34 లక్షలు మంజూరయ్యాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలో 44 గ్రామాలకు సుమారు మూడు కోట్లపైన ఖర్చు పెట్టి పనులన్నీ ఒక దశకు తీసుకొచ్చి ఇంటింటికీ నీటి సదుపాయం కల్పించారు. 44 గ్రామాలకు పైప్ లైన్లు కూడా ఏర్పాటు చేశారు. మిగిలిన గ్రామాల్లో పనులు చేపట్టాల్సి ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఒక్క గ్రామంలో కూడా ఈ పథకం ద్వారా పనులు చేపట్టలేదు. దీంతో వేసవిలో నీటి తిప్పలు తప్పవని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వేసవి తీవ్రత దష్ట్యా యుద్ధ ప్రాతిపది కన పనులు పూర్తి చేసి మంచినీరు అందించాలని ప్రజలు కోరుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చేస రికి ఎప్పటికీ పనులు ప్రారంభించక పోవడంతో 26 పనులు రద్దయినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తెలిపారు.



**మంచినీటికి అవస్థలు:**
వేసవి వచ్చిందంటే మా ఊర్లో ఆడవాళ్లకి నీటి కోసం తిప్పలు తప్పడం లేదు. మంచినీటి కోసం ఇబ్బం దులు పడుతూనే ఉన్నాం. బోర్ల వద్దే క్యూలు కట్టి నీరు తీసుకొచ్చుకుంటున్నాం.
– గోపవరపు చెన్నారెడ్డి (బిల్లా రెడ్డి)



**పైపులైన్లు వేసి వదిలేశారు:**
ఇంటింటికీ మంచినీరు..అని చెప్పి పైపులైన్ వేశారు. ఇంత వరకు నీరు ఇవ్వడం లేదు. కనీస పనులు కూడా చేయలేదు. కొన్ని పనులు సగం లోనే గుంతలు తీసి వదిలేశారు. వేసవిలో నీటి కష్టాలు తప్పేలా లేవు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఎలాగూ ఇవ్వడం లేదు. కనీసం మంచినీరైనా ఇప్పించి దాహం తీరుస్తారని ఆశ పడుతు న్నాం.
– దేవదాసు, తలకొండపాడు

## మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాలి


మాట్లాడుతున్న శివకుమారి

గుడ్లూరు: ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పిం చాలని మహిళా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు టి.శివకుమారి, ఎస్కే మస్తాన్‌బి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుడ్లూరు మండల కేంద్రంలో నిర్వహించిన అఖిల భారత ప్రజాతం త్ర మహిళా సంఘం మండల మహాసభ బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై మానభంగాలు, అత్యా చారం, హత్యలు జరుగుతున్నాయని వీరికి న్యాయం చేయడంలో, రక్షణ కల్పించడంలో ప్రభు త్వాలు విఫలమయ్యాయన్నారు. ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక వాగ్దానాలు చేసిందన్నారు. ఉచితంగా బస్ సౌకర్యం, ప్రతి మహిళకు నెలకు రూ.1500, ఉచిత గ్యాస్ ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ ఏ ఒక్క పథకం అమలు కాలేదన్నారు. అనేక మంది గిరి జన మహిళలు మాకు గ్యాస్ డబ్బులు పడలేదని బాధపడుతున్నారని తెలిపారు. గుడ్లూరు మండ లంలో గిరిజన మహిళలు, ఇళ్ల స్థలాలు లేక, ఆధా ర్‌కార్డు రేషన్ కార్డు, ఓట్లు లేక ఇబ్బంది పడుతు న్నారని తెలిపారు. దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. 25 మం దితో మండల కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షు లుగా మల్లవరపు లావణ్య, కార్యదర్శిగా కొట్టే ప్రసన్న, కోశాధికారిగా సుంకర విజయలక్ష్మీ, ఉపా ధ్యక్షులుగా పొట్లూరి లావణ్య, కోటమ్మ, నేలటూరి రమణమ్మ, సహాయ కార్యదర్శిగా గుత్తి జ్యోతి, కొమరగిరి తులసి, మంగళగిరి కొమరగిరి అనూ షలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ క్యాక్రమం లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కొట్టే వెంకయ్య, డివైఎఫ్‌ఐ కార్యదర్శిగుత్తి మల్లికార్జున, సీఐటీయూ నాయకులు కొప్పోలు నారాయణ, మహిళా సంఘం సీనియర్ నేత సుంకర విజయలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎస్‌కే.మున్వర్‌సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు ఆధార్ నంబర్ అనుసంధానం చేయాలి

కొండపి: ప్రతి ఓటరుకూ వారి ఆధార్ కార్డు నంబర్ అనుసంధానం చేయాలని కొండపి నియోజకవర్గ ఎల క్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఏ కుమార్ సూచించారు. స్థానిక మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ హాలులో మర్రిపూడి, పొన్నలూరు, కొండపి మం డలాల బూత్ లెవెల్ అధికారులకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క బీఎల్‌ఓ తన పోలింగ్ బూత్ పరిధిలోని ఓటర్లతో, బూత్ లెవెల్ ఏజెంట్లతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారి సహకారంతో ఓటర్ లిస్టు సరిచూసుకుంటూ నూతనంగా నమోదు చేయాల్సిన ఓటర్లను గుర్తించి వారితో ఫాం–6కు దరఖాస్తు చేయించాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా మరణించి ఉంటే వారిని ఓటర్ లిస్ట్ నుంచి తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ లిస్టులో, ఓటర్ల విషయంలో ఏదైనా తప్పు లున్నా, ఒకచోట నుంచి మరోచోటకు ఓటును బదిలీ చేసుకోవాల్సి వచ్చినా ఫాం–8తో దరఖాస్తు చేయిం చాలని సూచించారు. ఓటర్ లిస్టును ఎప్పటికప్పుడు ప్రక్షాళన చేసుకుంటూ తప్పులు లేని ఓటర్ లిస్టును దగ్గర ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కొండపి, మర్రిపూడి, పొన్నలూరు మండలాల తహసీ ల్దార్లు పి.మురళి, జ్వాలానరసింహారావు, పుల్లారావు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ డేవిడ్‌రాజు, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరెడ్డి, ఎన్నికల ఆపరే టర్లు, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

### కేజీబీవీల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పామూరు: 2025–26 విద్యా సంవత్సరానికి 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం, 7,8,9,10,12 తరగ తుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని స్థానిక కేజీబీవీ ప్రిన్సిపాల్ కటకం సజన తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఈ నెల 22 నుంచి ఏప్రిల్ 11 వరకు అందుబా టులో ఉంటాయన్నారు.

## ప్రభుత్వ మద్దతు ధర రైతులకు అందజేయాలి

- కలెక్టర్ తమీమ్ అన్సారియా


చిమటలో కందులు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

మర్రిపూడి: రైతులు పండించిన పంటకు ప్రభుత్వ మద్దతు ధర అందజేయాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. మండలం లోని చిమట గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద కందులు కొనుగోలు కేం ద్రాన్ని బుధవారం ఆమె ప్రారంభించి, రైతుల వద్ద కందులు కొనుగోలు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన కంది పంటకు ప్రభుత్వం రూ.7550 మద్దతు ధర ప్రకటించిందని, కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే రైతులు అమ్ముకోవాలన్నారు. కందుల కొనుగోలు ముందు వ్యవసాయ శాఖ సిబ్బంది వద్ద సీఎం యాప్‌లో కొనుగోలు రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. కొనుగోలు చేసే కందుల్లో తేమ 12 శాతం, మట్టి పదార్థాలు 2 శాతం, కల్తీ గింజలు 3 శాతం, దెబ్బ తిన్న గింజలు 3 శాతం, పాక్షికంగా దెబ్బతిన్న, రంగు మారిన గింజలు 4 శాతం, పూర్తిగా తయారుకాని ముడత గింజలు 3 శాతం, పురుగుపట్టిన గింజలు 4 శాతం తదితర నాణ్యతా ప్రమాణాలకు లోబడి కం దులు కొనుగోలు చేస్తారని మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ అన్నారు. కొనుగోలు చేసిన కందులు రైతు లకు ఆన్‌లైన్ పద్ధతిలో గోడౌన్‌కు చేరిన తర్వాత బ్యాంక్ ఖాతాకు నేరుగా నగదు చెల్లింపులు జరుగు తాయని జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ అన్నారు. వారి వెంట జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి సీహెచ్ వెంకటేష్ ఉన్నారు.

### అర్బన్ ఆరోగ్య కేంద్రం పనుల పరిశీలన


పనులు పరిశీలిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: పట్టణంలోని ఇందిరా కాలనీలో జరుగుతున్న అర్బన్ ఆరోగ్య కేంద్రం పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పనులు నాణ్యత ప్రమాణాలతో ఉండాలన్నారు. రూ.80 లక్షలతో జరిగే పనులను వేగవంతంగా చేపట్టాలని సూచిం చారు. అలాగే దేవాంగ నగర్‌లో ఆరోగ్య కేంద్రానికి రూ.35 లక్షలు మంజూరయ్యాయని, టెండర్లు కూడా పూర్తయినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఈ కోటేశ్వరరావు, ప్లానింగ్ కార్యదర్శి నారాయణ, టీపీఐలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోలియం, సోలార్ కంపెనీలకు భూములివ్వం


పోలేరమ్మకు పూజలు చేస్తున్న కరేడు రైతులు

ఉలవపాడు: భారత్ పెట్రోలియం సంస్థకు, సోలార్ కంపెనీలకు మా భూములు ఇచ్చే ప్రసక్తే లేదని మండలంలోని కరేడు గ్రామస్తులు బుధవారం గ్రామంలోని గ్రామ దేవత అయినా పోలేరమ్మ అమ్మవారికి టెంకాయలు కొట్టి మా భూములు కావాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కరేడు మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాటకీయంగా రైతుల భూములను అరకొర నష్టపరిహారం చెల్లించి కాజేయటానికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గతంలో ముఖ్యమంత్రి కందుకూరు బహిరంగ సభలో రైతులు భూములు ఇచ్చి సహకరించాలని ప్రకటిం చడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రైతులు ముందుగా మేల్కొని పోరాటా నికి సిద్ధం కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీ పరిశ్రమలు ఎక్కడ ఏర్పాటు చేస్తున్న విష యాన్ని గోప్యంగా ఉంచటంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వాలు ఎన్ని కుట్రలు చేసినా ఎట్టి పరిస్థితులలో భూములు ఇచ్చే ప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో కుంకాల రామసుబ్బా రెడ్డి, చేజర్ల వెంకటరెడ్డి, కరేడు మాజీ సర్పంచ్ సుబ్బారావు, దారా శ్రీనివాసులు, కొల్లి కోటయ్య, బిట్రగుంట క్రిష్టయ్య, హరిబాబు, ఆళ్ల సుబ్బారెడ్డి, కసుకుర్తి సుబ్బారావు, వాకా రాజశేఖర్‌రెడ్డి, బాపట్ల వెంకయ్య, మిడసల రమణయ్య, నాళం కోటయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పేరును తొలగించడం అన్యాయం

- దద్దాల నారాయణ యాదవ్


దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: విశాఖ స్టేడి యానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు తొలగిం చడం అన్యాయమని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం నిర్వాహకంతో బ్రాండ్ ఏపీ అనేది పాతాళంలోకి కూరుకుపోయిందన్నారు. పేర్ల మార్పు మీద చూపే శ్రద్ధ రాష్ట్ర అభివృద్ధి మీద లేక పోవడం బాధాకర మన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక హెల్త్ యూనివర్శిటీ, వైఎ స్సార్ జిల్లా పేర్లను కూడా మార్చడాన్ని తీవ్రంగా ఖండించారు. కూటమి నేత లకు ఏం లబ్ధి చేకూరిందని మండిపడ్డారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాం లో జగనన్న తెచ్చిన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం తప్ప.. అభివృద్ధి అంతా కాగితాల మీదనే చూపిస్తున్నారని విమర్శిం చారు. ఫలకాల మీద పేర్లు తొలగించినా.. జనం గుండెల్లో నుంచి వైఎస్సార్ పేరును తొలగించలేరని దద్దాల పేర్కొన్నారు.

## ఉద్యోగులు బాధ్యతగా వ్యవహరించాలి

కనిగిరి రూరల్: సచివాలయ ఉద్యోగులు విధి నిర్వాహణలో బాధ్యతగా వ్యహరించాలని మున్సి పల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణం లోని ఒకటో వార్డు సచివాలయాన్ని ఆయన బుధ వారం అకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, రిజి స్టర్‌లను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనం తరం చైర్మన్ గఫార్ మాట్లాడుతూ అర్జీదారుల పట్ల బాధ్యతాయుతంగా వ్యహరించాలన్నారు. సచివా లయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని హెచ్చరించారు.

## 24 నుంచి కందుల కొనుగోలు ప్రారంభం


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ విజయ్‌కుమార్


సీఎస్‌పురం: రైతులకు సూచనలిస్తున్న ఏఓ సంపత్‌కుమార్

కొండపి: మార్క్‌ఫెడ్ ద్వారా పెట్లూరులోని రామచంద్రరావుగూడెంలో ప్రభుత్వ కనీస మద్దతు ధరపై కంది పంట పండించిన రైతుల దగ్గర నుంచి విత్తనాలను ఈ నెల 24వ తేదీ నుంచి కొనుగోలు చేయనున్నట్లు కొండపి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సీఈవో ఎస్.పవన్ కుమార్ తెలిపారు. దీనిపై బుధవారం పెట్లూరు గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా మండల వ్యవసాయ అధికారి డి.విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం కంది విత్తనా లకు కనీస మద్దతు ధర రూ.7,550గా నిర్ణయిం చడం జరిగిందన్నారు. దీనికోసం రైతులు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకుల వద్దకు వెళ్లి పొలం పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ ద్వారా తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. నమోదు చేసుకున్న రైతుల దగ్గర నుంచి నేరుగా కంది విత్తనాలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కందులు అమ్ముకునే రైతులు తేమ శాతం 12, మట్టి పదా ర్థాలు రెండు శాతం, ఇతర పంట గింజలు మూడు శాతం, విరిగిన గింజలు నాలుగు శాతం వంటి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

**కంది రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు**

సీఎస్‌పురం (పామూరు): కంది క్వింటా మద్దతు ధర రూ.7,550 ప్రభుత్వం ప్రకటించిందని, కంది సాగు చేసిన రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు పంటను అమ్మి మోసపోవద్దని ఏఓ బి.సంప త్‌కుమార్ అన్నారు. మండలంలోని కె.అగ్రహారం, పెదగోగులపల్లి గ్రామాల్లో బుధవారం పొలం పిలు స్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఏఓ ఆయా గ్రామాల్లో సాగు చేసి కోతలు కోస్తున్న కంది పంటను పరిశీలించి కోతల్లో అనుస రించాల్సిన మెళకువలు వివరించారు. పెదగోగుల పల్లె రైతు సేవా కేంద్రంలో కందుల కొనుగోలు కేం ద్రం ఏర్పాటు చేసినట్లు ఏఓ తెలిపారు. కందులను రైతు సేవా కేంద్రాల్లో అమ్ముకోవాలంటే విధిగా ఆ రైతు పంట నమోదు చేసుకుని ఉండాలన్నారు. పొలం ఉన్న ప్రతి రైతు విధిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నారు. వ్యక్తి గత వ్యవసాయ పనిముట్లు 50 శాతం రాయితీపై ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏఈఓ పావలి శ్రీనివా సులు, ఉద్యానవన శాఖ సిబ్బంది ఎ.వెంకటేశ్వర్లు, వీఏఏ వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు


పొన్నలూరులో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్సై అనూక్

పొన్నలూరు: స్థానిక జెడ్పీ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై అనూక్ తెలిపారు. బుధవారం పరీక్ష కేంద్రాన్ని ఎస్సై సందర్శించి బందోబస్తును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉం దన్నారు. బయట వ్యక్తులు వెళ్లకుండా పరీక్ష ముగిసే వరకు పోలీసుల నిఘా ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఎల క్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లకుండా ప్రతిరోజూ తని ఖీలు నిర్వహిస్తున్నామన్నారు. అనుమతులు లేకుం డా బయట వ్యక్తులు పరీక్ష కేంద్రాల వద్ద కనిపిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

## పొగాకు కొనుగోళ్లు ప్రారంభం


కనిగిరిలో పొగాకు చెక్కులను పరిశీలిస్తున్న అధికారులు


టంగుటూరులో పొగాకు వేలాన్ని ప్రారంభిస్తున్న వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

కనిగిరి రూరల్: కనిగిరి టుబాకో బోర్డులో బుధవారం పొగాకు కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. చాకిరాల, మాచవరం గ్రామాలకు చెందిన 18 బేళ్లను వేలం పాటలో వివిధ కంపెనీల ప్రతినిధులు కొనుగోలు చేశారు. గరిష్ట, కనిష్ట ధరలు రూ.280 పలికాయి. ఈ సందర్భంగా బోర్డు అధికారులు మాట్లాడుతూ పొగా కు రైతులు బేళ్లను తప్పని సరిగా గ్రేడింగ్ చేసి తీసుకు రావాలన్నారు. గ్రేడింగ్ బాగా చేస్తే.. నాణ్యత పొగాకు కన్పించి.. ధరలు మంచిగా పలుకుతాయని వెల్లడిం చారు. కార్యక్రమంలో బోర్డు సూపరింటెండెంట్ బి.కోటేశ్వరరావు, ఎం.రోహిత్ రాజ్, ఎస్వీకే ప్రసాద్, ప్రత్యూషా, ఎం.మహరాణి, షారూక్ పాల్గొన్నారు.

**టంగుటూరులో పొగాకు వేలం ప్రారంభం**

టంగుటూరు: టంగుటూరు పొగాకు వేలం కేంద్రం లో 2024–25 పంట కాలానికి సంబంధించి పొగాకు అమ్మకాలు బుధవారం ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ మొదటి రోజు దావ గూడూరు, చింతలపాలెం గ్రామాలకు చెందిన రైతుల నుంచి 18 పొగాకు బేళ్లను వ్యాపారులు కొనుగోలు చేశారని తెలిపారు. కేజీ గరిష్ట ధర రూ.280 పలికిందన్నారు. కార్యక్రమంలో రైతు నాయకులు, పొగాకు రైతులు పాల్గొన్నారు.

**245 పొగాకు బేళ్ల కొనుగోలు**

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో బుధ వారం నిర్వహించిన వేలంలో 245 బేళ్లను వ్యాపా రులు కొనుగోలు చేసినట్లు వేలం నిర్వహణ అధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. పోలిరెడ్డిపా లెం, కొండపి, వర్ధినేనివారిపాలెం గ్రామాలకు చెం దిన రైతులు 273 బేళ్లను వేలానికి తీసుకొచ్చారు. అందులో 245 బేళ్లు కొనుగోలయ్యాయి. కేజీ గరిష్ట ధర రూ.280, కనిష్ట ధర రూ.260, సరాసరి ధర రూ.274.45 పలకగా, వేలంలో 12 కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నియంత్రించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ బ్రహ్మయ్య

సీఎస్‌పురం (పామూరు): బాల్య వివాహాల నియం త్రణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఎంపీడీఓ ఎల్.బ్ర హ్మయ్య అన్నారు. బంగారు బాల్యం కార్యక్రమంపై బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అధ్యక్షతన కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు, డ్రాపౌట్స్‌ను నిలువరించాలని, ఎక్కడైనా బాల్యవివా హాలు జరుగుతుంటే సమాచారం ఇవ్వాలన్నారు. బాలకార్మిక వ్యవస్థను రూపుమాపాలని, బడిఈడు పిల్లలంతా పనులకు కాకుండా పాఠశాలకు వెళ్లేలా చూడాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.దేవకృపా వరం, తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కె.పద్మనాభం, డాక్టర్ సందిరెడ్డి మురళి, స్వయం కృషి సేవాసంస్థ అధ్యక్షుడు నాయబ్ రసూల్ పాల్గొన్నారు.